క్లుప్తంగా

హెల్ప్‌లైన్ కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీఓ

మంథని: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఓటర్లకు అందుబాటులో ఉండేలా హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్‌ను శుక్రవారం ఆర్డీఓ హనుమనాయక్ ప్రారంభించారు. పూర్తిస్థాయి సిబ్బందితో కేంద్రం 24 గంటలు పనిచేస్తుందన్నారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారం సిబ్బంది ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. మహాముత్తారం డిప్యూటీ తహసీల్దార్ సందీప్, హెల్ప్‌లైన్, కంట్రోల్ రూమ్‌కు నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. ఓటర్లు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మీడియా నోడల్ అధికారి తూము రవీందర్, మంథని తహసీల్దార్ రాజయ్య, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సంతోష్‌సింగ్, ఆర్డీఓ కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ మానస ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన నాయకులతో శ్రీధర్‌బాబు

రామగిరి: మండలంలోని నవాబ్‌పేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు గురువారం రాత్రి కాంగ్రెస్‌లో చేరారు. కాగా వారికి ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆయిందల కొమురయ్య, నాయకులు మద్దెల భూమయ్య, సందెల కుమార్, తీగల రాయమల్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై అసత్య ప్రచారం మానుకోవాలి

పాలకుర్తి: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్‌పై బీఆర్‌ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాన్ని మానుకోవాలని పార్టీ బీసీ సెల్ పాలకుర్తి మండల అధ్యక్షుడు వైద్య నరేశ్ హితవు పలికారు. పుట్నూర్ గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నవంబర్ 2లోగా రైతులకు చెల్లించాల్సిన రైతుబంధు డబ్బులు చెల్లించాలని, ఎన్నికల నామినేషన్లకు ముందే ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు చెల్లింపులు జరిపేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారన్నారు. అయితే బీఆర్‌ఎస్ నాయకులు దీన్ని వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని, బీఆర్‌ఎస్ నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తోట ప్రశాంత్, తిరుపతిగౌడ్, కొప్పు ప్రసాద్, మంచినీళ్ల బాబునాథ్, రాంబాబుతో పాటు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మధుమేహం, బీపీపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వైద్యులు

గోదావరిఖని: మధుమేహం, బీపీవ్యాధిపై శుక్రవారం అవగాహన కల్పించారు. జీడీకే–11గనిపై కార్మికులతో సింగరేణి హెల్త్ ఆఫీసర్ సుమన్ అవగాహన కల్పించారు. సేఫ్టీ అధికారి మల్లేశం, వెంటిలేషన్ అధికారి వసీం అక్రం, వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాల్లో ఇండియా పేరు మార్చొద్దు

గోదావరిఖనిటౌన్: ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో ఇండియా స్థానంలో భారత్ పదాన్ని ప్రవేశపెడితే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేణికుంట్ల ప్రీతం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీఈఆర్‌టీ ఇండియా పేరు మార్పును పాఠ్యపుస్తకాల్లో ప్రవేశపెట్టడానికి ఏకగ్రీవ తీర్మానం సిఫారసు చేయడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమన్నారు. కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, విపక్షాల కోసం పేరు మార్చిడి సరికాదన్నారు. మోదీ ప్రభుత్వం ప్రాచీన చరిత్ర బదులుగా సంప్రదాయ చరిత్రను ప్రవేశపెట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించే విధంగా చేస్తోందని ఆరోపించారు. ఎన్‌సీఈఆర్‌టీ ఉన్నత స్థాయి కమిటీ చైర్‌పర్సన్ ఇసాక్ సంఘ్‌పరివార్‌కు సన్నిహితుడని అన్నారు. ఇలాంటి విద్యా వ్యతిరేక విధానాలకు పాల్పడే బీజేపీ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం

- టూటౌన్ సీఐ–2 అఫ్జలొద్దీన్



పోలీస్ కళాబృందం ప్రదర్శన

యైటింక్లయిన్‌కాలనీ: పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు స్థానిక షిర్కే బస్టాండ్ వద్ద శుక్రవారం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. టూటౌన్ సీఐ–2 అఫ్జలొద్దీన్ మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని, ప్రతి నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే పోలీసులు ఉన్నారనే విషయాన్ని మరువద్దన్నారు. మహిళల రక్షణ కోసం భద్రత యాప్‌లు, సైబర్ క్రైమ్, డయల్ 1930, 100 గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాబృంద సభ్యులు శ్రీనివాస్, ఇనుముల సమ్మయ్య, దాసరి సదానందం, దంతెనపల్లి సంపత్, జెరుపుల రవీందర్, దేవ సత్యనారాయణ, దాసరి అమర్‌నాథ్, కట్ల భద్రయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

పెద్దపల్లిరూరల్: సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ర్యాకల్‌దేవ్‌పల్లి, కందునూరిపల్లికి చెందిన పలువురు నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు తిరుపతి, కొమురయ్య, ఓదెలు, భగవాన్, మోహన్‌రావు, రాంరెడ్డి, విజేందర్‌రెడ్డి, నరేశ్, శంకర్, కమల్, నవీన్ ఉన్నారు.

గుర్రాంపల్లిలో పూజలు

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధించాలని పెద్దపల్లి సింగిల్‌విండో చైర్మన్ నర్సింహారెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం గుర్రాంపల్లిలోని హనుమాన్ ఆలయంలో శుక్రవారం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

కొప్పుల ఈశ్వర్ కూతురు ఇంటింటా ప్రచారం



మేనిఫెస్టో వివరిస్తున్న నందిని

ధర్మారం: మండలంలోని ఖిలావనపర్తిలో శుక్రవారం మంత్రి కొప్పుల ఈశ్వర్ కుమార్తె నందిని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను మహిళలకు వివరిస్తూ ఇంటింటా తిరిగారు. కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. సర్పంచు సాగంటి కొండయ్య, ఎంపీటీసీ మోతె సుజాత, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు పాకాల రాజయ్య, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన



విజ్జన్నకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఓదెల: రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడిన బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు వచ్చాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు అన్నారు. మండలంలోని గూడెం, నాంసానిపల్లె గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం చేశారు. ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ కాంగ్రెస్‌పై ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ విడుదల చేసిన ఆరు పథకాల గురించి ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, ఎంపీటీసీ రాగిడి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచు పడాల రాజు, నాయకులు రెడ్డి రజనీకాంత్‌గౌడ్, నీర్ల శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

జంగ్ తెలంగాణ

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్‌లో కూనారం సర్పంచ్ డొంకెన విజయ, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ డొంకెన మొగిలి, వెన్నంపల్లి మాజీ సర్పంచులు పనాస మల్లన్న, వెల్తూరి రమేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో పార్టీలో చేరిన వారికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు విజయరమణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజన్న, మత్స్యపారిశ్రామిక సంఘం అధ్యక్షుడు రాణవేన సీను, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, మండల పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు సఫీరొద్దీన్, కలీమొద్దీన్, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు మొండయ్య, రాంచంద్రం, సతీశ్, జిల్లా నాయకులు బాజీపటేల్, మునీర్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేసే పార్టీకి ఓటేయండి



ప్రచారం చేస్తున్న దాసరి పుష్పలత

సుల్తానాబాద్: బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన సతీమణి దాసరి పుష్పలత కోరారు. సుల్తానాబాద్ పట్టణంలోని ఎనిమిదో వార్డులో శుక్రవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ హామీలు అమలు చేసే పార్టీకి ఓటు వేసి అభివృద్ధికి కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. మహిళలకు బొట్టుపెట్టి ఓటు అభ్యర్థించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత, వార్డు కౌన్సిలర్లు జ్ఞానేశ్వరి, మమత, సూర శ్యామ్, ఆర్య వైశ్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వల్లా అపర్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిప్పారపు కమల ఉన్నారు.

'దోశ మీకు.. ఓటు మాకు'



దోశ వేస్తున్న వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత

సుల్తానాబాద్: కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి విజయరమణారావుకు మద్దతుగా పట్టణంలోని నాలుగో వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ బిరుదు సమత ర్యాలీ నిర్వహించారు. ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హోటల్ వద్దకు వచ్చి 'దోశ మీకు.. ఓటు మాకు' వేయాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు అన్నయ్యగౌడ్, కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి, రాజయ్య ,రాజు, రఫీక్, బుర్ర చిన్న శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెద్దపల్లిలో మూడోసారి కారు విజయం



ఓటు అభ్యర్థిస్తున్న దాసరి ప్రశాంత్‌రెడ్డి

ఓదెల: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటా వర్తించాయని, పెద్దపల్లిలో మూడోసారి కారు విజయం ఖాయమని పెద్దపల్లి ఎమ్మెల్యే తనయుడు దాసరి ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని హరిపురం, ఉప్పరపల్లె గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రచారంలో గుర్తు చేశారు. పెద్దపల్లి మార్కెట్ వైస్‌చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, ఓదెల ఎంపీపీ కునారపు రేణుకదేవి, సర్పంచులు గుండేటి మధు, పల్లె ఓదెలు, ఉపసర్పంచు ఎనుగుల సదయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సాయిలు, రాకేశ్, నాయకులు కర్ర మహేందర్‌రెడ్డి, కర్ర శివారెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: కాంగ్రెస్ 16వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం కాలనీలో ఇంటింటా తిరుగుతూ ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, కార్పొరేటర్ బదావత్ శంకర్‌నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి మక్కాన్‌సింగ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు యాదగిరి తిరుపతి, దేవణపల్లి చక్రపాణి, రాజేశ్, దుర్గాప్రసాద్, కిషన్ నాయక్, రాములు, సారయ్యనాయక్, రాజు, అవినాష్, శ్రీనివాస్, నరేశ్, శేఖర్ పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలి



ప్రచారం చేస్తున్న నాయకులు

ఎలిగేడు: వచ్చే ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని కారుగుర్తుపై ఓటేసి మూడోసారి గెలిపించాలని జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ మండిగ రేణుక, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఎలిగేడు మండల కేంద్రంలో శుక్రవారం వారు బీఆర్‌ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేపట్టారు. ప్రచారంలో సింగిల్‌విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి –దుర్గయ్య, నాయకులు కప్పల ప్రవీణ్, కవ్వంపల్లి నారాయణ, న్యాతరి పోచయ్య, కవ్వంపల్లి బాపయ్య, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



ప్రచారం చేస్తున్న ఎంపీపీ రమాదేవి

జూలపల్లి: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి అన్నారు. మండలంలోని నాగులపల్లెలో పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీఆర్‌ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎంపీటీసీ కత్తెర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సురిశెట్టి రాజేశం, నాయకులు రాంగోపాల్‌రెడ్డి, కందుకూరి వెంకన్న, లక్కాకుల శ్రీనివాస్, అంజయ్య, మాల్లారపు పాల్గొన్నారు.

పుట్ట మధును గెలిపించాలి



ప్రచారం చేస్తున్న ఎంపీపీ రాసకొండ లక్ష్మి

కమాన్‌పూర్: రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. మండలంలోని గుండారం, సిద్దిపల్లె, పేంచికల్‌పేట గ్రామాల్లో శుక్రవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. ఎంపీపీ రాసకొండ లక్ష్మి, సర్పంచ్‌లు శంకర్, వెంకటేశ్, నాయకులు రామారావు, కృష్ణమూర్తి, చంద్రమౌళి, అంజయ్య, కిషన్, ఆంజనేయులు, సంపత్ పాల్గొన్నారు.

ప్రజల నాయకుడిని ఎన్నుకోవాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పుట్ట శైలజ

రామగిరి: ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ మహిళలను కోరారు. గురువారం రాత్రి మండలంలోని రత్నాపూర్‌లో సర్పంచ్ పల్లె ప్రతిమతో కలిసి మహిళలకు బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన పథకాలను వివరించారు. మంథని ఎమ్మెల్యే అభ్యర్థిగా పుట్ట మధును గెలుపించుకుందామన్నారు. జెడ్పీటీసీ మ్యాదరబోయిన శారద, మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్, వైస్ ఎంపీపీ కాపురబోయిన శ్రీదేవి, ఉప సర్పంచ్‌లు దుబ్బాక సత్యారెడ్డి, దామెర శ్రీనివాస్, కొండగట్టు మాజీ డైరెక్టర్ జక్కుల దామోదర్‌రావు, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భాద్రపు ప్రశాంత్, మద్దెల ఓదెలు, కెక్కర్ల ఉష పాల్గొన్నారు.

పూసాల రోడ్డు పనుల సందర్శన



కొలతలు చూస్తున్న ఆర్‌అండ్‌బీ డీఈ రాములు

సుల్తానాబాద్: పట్టణంలోని పూసాలలో జరుగుతున్న రోడ్డు పనులను ఆర్‌అండ్‌బీ డీఈ రాములు సందర్శించారు. శుక్రవారం సాయంత్రం పూసాల రోడ్డులో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. గురువారం కాలనీవాసులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వద్దకు వెళ్లి సమస్యను విన్నవించారు. ఇళ్లు కిందికి కావడంతో పాటు రోడ్డుపైకి రావడంతో వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరి మునిగిపోయే ప్రమాదం ఉందని, ప్రజలకు నష్టం కాకుండా చూడాలని విన్నవించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ డీఈ రాములును రోడ్డును సందర్శించి నివేదిక ఇవ్వాల్సిందిగా సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోడ్డు వేస్తున్నారా, ఎంత వెడల్పు, ఎంత లోతు, ఎంత పైకి వచ్చిందని, గతంలో రోడ్డు ఎంత ఉందని కొలతలు తీసుకున్నారు. కాగా రోడ్డు ఇళ్ల కంటే పైకి ఉంటే మునుగుతాయని, నష్టం జరగకుండా చూడాలని కాలనీవాసులు విన్నవించారు. కొందరు అధికారితో వాగ్వాదానికి దిగారు. జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తానని డీఈ పేర్కొన్నారు.

కేశవనగర్ సమస్యలు పరిష్కరించండి



డ్రైనేజీ వ్యవస్థను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 26వ డివిజన్‌లోని కేశవనగర్‌లో నెలకొన్న సమస్యలను పాలకులు, అధికారులు పరిష్కరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. సీపీఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు కేశవనగర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కనకరాజ్ మాట్లాడుతూ నగరంలోని ప్రముఖ వ్యాపార, వాణిజ్య కేంద్రమైన లక్ష్మీనగర్ తర్వాత బల్దియాకు 26వ డివిజన్ ప్రజలు అత్యధికంగా ఆస్తి పన్నులు చెల్లిస్తున్నారని తెలిపారు. కానీ ఈ డివిజన్‌లో కనీస సౌకర్యాలు కల్పించకుండా పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. కేశవనగర్‌లో నివాసాల ఎదుట మురుగునీరు రోడ్లపై పారుతోందని, దీంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. దీనిపై ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకులు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహన తనిఖీలు



తనిఖీ చేస్తున్న పోలీసులు

ధర్మారం: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ధర్మారం ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలో భాగంగా ఎస్సై సత్యారాయణ కేంద్ర పోలీస్ బలగాలతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వారి బ్యాగులను తనిఖీ చేశారు. కారులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి డబ్బు లభించలేదని పోలీసులు తెలిపారు.

గుంపుల చెక్‌పోస్టు వద్ద..

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గుంపుల చెక్‌పోస్టు వద్ద ఎస్సై నూతి శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలకు వ్యతిరేకంగా ఎవరైనా అక్రమంగా డబ్బులు తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. జమ్మికుంట నుంచి కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ వైపునకు వెళ్లే వాహనాలను తనిఖీ చేశారు.

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుపై బీఆర్‌ఎస్ గుర్రు



రామగుండంలో దిష్టిబొమ్మ దహనం



బసంత్‌నగర్‌లో రేవంత్ దిష్టిబొమ్మ దహనం

రామగుండం: రైతుబంధు, ఇతరత్రా పథకాలను నిలిపివేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ప్రతినిధులపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. అంతర్గాం మండల పరిధిలోని ముర్మూర్‌లో శుక్రవారం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దిష్టిబొమ్మలను గ్రామ కూడలిలో దహనం చేశారు. సర్పంచ్ బాదరవేణి స్వామి, మాజీ సర్పంచ్ సంకటి సుధాకర్, ఉప సర్పంచ్ కనమల్ల రాకేశ్, గోనె తిరుపతి, గోపు మల్లేశ్, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అర్కల తిరుపతి, నువ్వుల సంతోష్, బూర్గు రవి, పెసరి శంకర్, ఆదిమూలం కుమార్, భూమయ్య, పుల్లూరి రత్నాకర్, ఆవునూరి ప్రశాంత్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

పాలకుర్తి: బీఆర్‌ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం బసంత్‌నగర్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రైతులకు రైతుబంధు డబ్బులు చెల్లించొద్దని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన రేవంత్‌రెడ్డి రైతుల వ్యతిరేకి అని నాయకులు ఆరోపించారు. పార్టీ మండలాధ్యక్షుడు ఇంజపూరి నవీన్, పాలకుర్తి వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, సర్పంచ్‌లు దుర్గం జగన్, కోల లత, వేణుగోపాలరావు, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌పాషా, పుట్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

ధర్మారంలో..

ధర్మారం: రైతుబంధు పథకం డబ్బులు రైతుల ఖాతాలో వేయకుండా నిలిపివేయాలని కోరుతూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నికల సంఘానికి లేఖ రాయటాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాసూరి శ్రీధర్, సర్పంచ్ పుస్కూరి జితేందర్‌రావు, సహకార సంఘాల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముత్యాల బలరాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రామారావు, స్వామి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, విద్యార్థి విభాగం నియోజకవర్గ కోఆర్డినేటర్ మాధవరావు, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరుపతిరావు, నారాయణ, ఎండీ అజాంబాబా పాల్గొన్నారు.

ట్రేడ్‌లైసెన్స్ తప్పనిసరి

కోల్‌సిటీ: వ్యాపారులు తప్పనిసరిగా ట్రేడ్‌లైసెన్స్ తీసుకోవాలని రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్ కోరారు. శుక్రవారం బల్దియాలోని వ్యాపార సంస్థలను డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు పర్యవేక్షణలో శానిటేషన్ విభాగం సూపర్‌వైజర్లు తనిఖీ చేశారు. ఇప్పటికే జారీచేసిన ట్రేడ్ లైసెన్స్‌లను పరిశీలించారు. ట్రేడ్‌లైసెన్స్ తీసుకోలేని వ్యాపారుల జాబితా తయారు చేసి నోటీసులు జారీచేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్లు ఆడెపు శ్రీనివాస్, ఎండీ యూసుఫ్, రమేశ్, అజయ్ పాల్గొన్నారు.

నేడు చంద్రగ్రహణం

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లోని శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం చంద్రగ్రహణం సందర్భంగా మూసివేయనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం గుడిని తెరిచి సంప్రోక్షణ అనంతరం పూజలు నిర్వహిస్తామన్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

గోదావరిఖని: ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పెద్దపీట వేశారని బీఆర్‌ఎస్ అధికార ప్రతినిధి జాహిద్‌పాషా అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపెల్లి జిల్లాలోనే అత్యధిక మెజార్టీతో చందర్‌ను గెలిపిస్తామన్నారు. నాయకులు హమీద్, ఖాజా సిరాజుద్దీన్, మొహమ్మద్ సాజిద్, షఫీఖాన్, ఫయాజ్‌అలీ, తాజ్, ఫరీద్, అక్బర్, షరీఫ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.